క్లుప్తంగా

5న వాహనం వేలం

సిద్దవటం : సిద్దవటం ఎస్‌ఈబీ అధికారులకు పట్టుబడిన ద్విచక్ర వాహనానికి ఈనెల 5న బహిరంగ వేలంపాటను నిర్వహిస్తున్నట్లు సిద్ద వటం ఎన్‌ఫోర్స్‌మెంటు బ్యూరో సీఐ ఉరుకుం దమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 11 గంటలకు వేలం నిర్వహిస్తామన్నారు.

రామాపురంలో

రామాపురం : కర్నూలు – చిత్తూరు జాతీయ రహదారిలోని మండలం పరిధిలో మద్యం అక్రమంగా తరలిస్తున్న కేఏ 41 సీ 0135 నెం బర్ గల కారును 2022లో రామాపురం పోలీ సులు సీజ్ చేశారు. సంబంధిత కారుకు శని వారం ఉదయం 10.30కు రామాపురం పోలీస్ స్టేషన్ ఎదుట వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఐ కొండారెడ్డి శుక్రవారం తెలిపారు.

నల్లగంగమ్మ సన్నిధిలో ఎంవీఐ

సంబేపల్లె : శ్రీ దేవరరాయి నల్లగంగమ్మకు శుక్రవారం రాయచోటి మోటారు వాహనాల తనిఖీ అధికారి అనీల్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందించి దుశ్శాలువాతో సత్కరించారు.

యూటీఎఫ్‌కు నూతన కమిటీ

రాజంపేట టౌన్ : రాజంపేట మండల యూటీఎఫ్ అధ్యక్షుడుగా జి.నాగేంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన యూటీఎఫ్ సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా కె.శివయ్య, కోశాధికారిగా కె.రామ చంద్ర, గౌరవాధ్యక్షులుగా కె.పాపయ్య, ఉపాధ్యక్షులుగా పి.రవిచంద్రప్రసాద్, మహిళా ఉపాధ్యక్షురాలుగా బి.సుమలత, సీపీఎస్ మండల కన్వీనర్‌గా కె.శివకుమార్‌లను ఎన్నుకున్నారు.

సత్కారం



మాసీమ బాబును సత్కరిస్తున్న పోలా

రాజంపేట టౌన్ : టీటీడీ మెంబర్ మాసీమ బాబు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డిని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలా మాసిమ బాబును సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి, కమిషనర్ జనార్దన్‌రెడ్డి, కౌన్సిలర్లు డొంక సురేష్, న్యామతుల్లా, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట : ఏఐటీఎస్‌లో టీటీడీ బోర్డు సభ్యుడు మాసీమబాబుకు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఏఐటీఎస్ వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి చేతులమీదుగా ఈ సన్మానం కార్యక్రమం నిర్వహించారు. జ్ఞాపికను అందజేశారు.

వంటపాత్రల వితరణ

పుల్లంపేట : మండల పరిధిలోని కృష్ణంపల్లి ప్రాథమిక పాఠశాలకు గ్రామస్తులు రూ.20 వేలు విలువజేసే వంటపాత్రలు, గ్యాస్ పొయ్యిలను వితరణ చేశారు. పాఠశాలలోగానీ, గ్రామంలో జరిగే దైవ కార్యక్రమాలకు పాత్రలను వినియోగించుకోవచ్చని గ్రామస్తులు తెలిపారు.

భూగర్భ జలాలను పెంచండి



పనులను పరిశీలిస్తున్న డైరెక్టర్ చిన్నతాతయ్య

ఓబులవారిపల్లె : వర్షపు నీటిని భూమిలో ఇంకింపచేసి భూగర్భ జలాలు పెంచాలని ఉపాధి హామీ ఎన్‌ఆర్‌ఈజీఎస్ డైరెక్టర్ చిన్నతాతయ్య అన్నారు. శుక్రవారం చెన్నరాజుపోడు గ్రామంలో జరిగిన ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉపాధిహామీ ద్వారా నిర్మించిన ఇంకుడు గుంతలు, వాటర్ షెడ్డు పనులను ఆయన పరిశీలించారు. పీడీ మద్దిలేటి, ఎంపీడీఓ విజయారావు, ఉపాధిహామీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సకాలంలో సరుకులు పంపిణీ



గోదామును పరిశీలిస్తున్న మేనేజర్ శివరామమూర్తి

లక్కిరెడ్డిపల్లె : మండల కేంద్రంలోని పౌరసరఫరాల శాఖ గోదామును శుక్రవారం జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ పి.శివరామమూర్తి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన చౌక దుకాణాలకు సరఫరా చేసే నిత్యావసర సరుకులను పరిశీలించారు. సరుకులను చౌక దుకాణాలకు సకాలంలో పంపిణీ చేయాలని గోదాము ఇన్‌చార్జ్ మల్లికార్జున బాబును ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రత్యేకంగా తయారు చేయబడిన బియ్యం, కందిబేడలు, పామాయిల్ ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో గోదాము ఇన్‌చార్జ్ మల్లికార్జున బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

లక్కిరెడ్డిపల్లె : సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో ఏకలవ్య ఫౌండేషన్ వ్యాసరచన, గ్రామాల సర్వే, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గురించి పోటీలు నిర్వహించింది. పోటీ పరీక్షలలో 9,10 తరగతి విద్యార్థులు ప్రతిభ చాటారు. వీరికి ఏకలవ్య ఫౌండేషన్ వారు క్రీడా సామగ్రి, విద్యా సామగ్రిని ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి అందజేశారు. అధ్యాపకులు నిత్య పూజయ్య, సుధాకర్, విజయ కుమారి, జమ్రుద్‌బేగం, సునియా, అరుణ కుమారి, ప్రసాద్, రాజేశ్వరి, భారతి, సుధీర్, పీడీ సోమశేఖర్ నాయక్, శ్రీనివాసులు, రసూల్, శ్రీకళ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని సాధిద్దాం

అవగహనా ర్యాలీల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు



రాజంపేట టౌన్: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



రాజంపేట: జెండాను ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్డీఓ రామకృష్ణారెడ్డి



రాయచోటి అర్బన్: మానవహారంగా ఏర్పడిన వైద్య ఆరోగ్య సిబ్బంది

రాజంపేట : ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని రాజంపేట ఆర్డీఓ రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ చెన్నకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని ఆర్డీఓ జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నివారణకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎయిడ్స్ బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ చెన్నకృష్ణ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదు అంటించుకునే వ్యాధి అన్నారు. ర్యాలీ సందర్భంగా ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఎన్‌సీసీ క్యాడెట్స్ గొడుగులు పట్టుకొని వర్షానికి గొడుగు రక్ష.. ఎయిడ్స్‌కు తొడుగు రక్ష అని ర్యాలీ కొనసాగించారు.

రాజంపేట టౌన్ : ఎయిడ్స్ నిర్మూలన అందరి బాధ్యత అని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ బి.పురుషోత్తం, ఎస్వీ.రమణరాజు తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, రెడ్ రిబ్బన్ క్లబ్ విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు వేర్వేరుగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలను ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రారంభించి మాట్లాడారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, నివారణ ఒక్కటే మార్గమని తెలిపారు. కార్యక్రమాల్లో ఎన్‌సీసీ అధికారి మేజర్ విజయభాస్కర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఎల్.రాజమోహన్‌రెడ్డి, వెంకటనరసయ్య, రెడ్‌రిబ్బన్ క్లబ్ అధికారి డాక్టర్ రామకృష్ణ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

రాయచోటి టౌన్ : ఎయిడ్స్‌ను నిర్మూలించి ఎయిడ్స్ రహిత సమాజాన్ని సాధిద్దామని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మునియా నాయక్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా రాయచోటి డిగ్రీ కళాశాల ఆవరణం నుంచి విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ యూనిట్ సభ్యులు, రెడ్ రిబ్బన్ క్లబ్ సభ్యులతో కలసి భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిడ్స్ మహమ్మారిని ఎలా ఎదుర్కోవాలి, ఎలా నిర్మూలన చర్యలు చేపట్టాలనే విషయాలపై నినాదాలు చేపడుతూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు యు.ప్రసాద్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు కె.గురప్ప, యు.ప్రసాద్‌రెడ్డి, రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ బి. వెంకట్రావు, ఎన్‌సీసీ కో ఆర్డినేటర్ బి. కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నమండెం : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించినట్లు బాధ్య ప్రిన్సిపల్ నరసింహులు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించి కళాశాల నుంచి ఎస్‌బీఐ కూడలి వరకు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖన, వ్యాస రచన, వకృత్వ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



రాయచోటి టౌన్: వీరబల్లె మండల కేంద్రంలో..



చిన్నమండెం: అవగాహనా ర్యాలీలో విద్యార్థులు

రాయచోటి అర్బన్ : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని యండపల్లె పీహెచ్‌సీ పరిధిలోని బోయపల్లెలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది మానవహారంగా ఏర్పడ్డారు. మొదటగా యండపల్లెలోని పీహెచ్‌సీ నుంచి బోయపల్లె వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారిణి శారద, సూపర్‌వైజర్‌లు వెంకటేశ్వరరెడ్డి, రమణమ్మ, ఫ్యామిలీ డాక్టర్ పోగ్రాం కో–ఆర్డినేటర్లు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి, ఖాదర్‌బాషా, సీహెచ్ఓ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

వీరబల్లె (రాయచోటి టౌన్) : ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని కేవలం అంటించుకునే వ్యాధి అని వీరబల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ జి.రఘురామయ్య అన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్.శ్యామ్ సుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లె : ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని శ్రీ వెంకటేశ్వర ఎయిడెడ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంను పురస్కరించుకొని కాలాజీ నుంచి మూడురోడ్ల కూడలి వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

నందలూరు(రాజంపేట) : ఎయిడ్స్‌ను అంతం చేసే బాధ్యత ప్రభుత్వంతోపాటు ఆరోగ్యశాఖ, ప్రజలందరి మీద ఉందని అందుకుగాను ర్యాలీలు, సదస్సులు ఉపయోగపడతాయని, విద్యార్థులు అవగాహన ఏర్పరుచుకొని ప్రజలలో చైతన్యం తీసుకురావాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి పేర్కొన్నారు. అలానే ఆడపూరు గురుకుల పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ర్యాలీ, పిల్లలకు ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ వెంకటనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నందలూరు కోర్టులో

ఎయిడ్స్ బాధితులను చులకనగా చూడకుండా వారి పట్ల మానవతా దృక్పథంతో ఉంటూ వారికి ధైర్యం చెప్పాలని చైర్మన్, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కె.లత ఎయిడ్స్ డే పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయవాదులు డి.నరసింహులు, హెచ్.ఆనంద కుమార్, ఎస్.మహమ్మద్ అలీ, ఏవీ సుబ్రమణ్యం, జానీ, షమీవుల్లా ఖాన్, మోహన్, రాబిన్‌సన్, పోలీసులు, పీఎల్‌వీలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

రాజంపేట : ఏఐటీఎస్ ఫార్మసీ కళాశాలలో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సదస్సులో డా.వినీల హాసిని పాల్గొని ప్రసంగించారు. ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు, సంక్రమించిన తర్వాత ఏర్పడే అనారోగ్య పరిస్థితులను వివరించారు. ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.స్వర్ణలత, ప్రొఫెసర్ ద్వారారెడ్డి, డాక్టర్లు ప్రమోద్‌కుమార్, శిరీషా, శ్రవణ్, మణిదీప్, లీలామణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రదీప్ విద్యార్థులు పాల్గొన్నారు.

రామాపురంలో వీక్షిత్ భారత్

రామాపురం : మండలంలో వీక్షిత్ సంకల్ప్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని హసనాపురం, రాచపల్లి గ్రామాల్లోని జరిగిన ఈ యాత్రలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు వివరించారు. వైద్య శిబిరం నిర్వహించి, రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సి.వి.సుబ్బారెడ్డి, వైద్యాధికారి వినోద్‌కుమార్, ఎంపీడీఓ హైదర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వర్క్‌షాపు

రాజంపేట : ఈనెల 28 నుంచి ఏఐటీఎస్‌లో నిర్వహించిన అమెజాన్ వెబ్ సర్వీసెస్ వర్క్‌షాపు శుక్రవారం ముగిసింది. ఏపీఎస్ఎస్‌డీసీ గోపిరాజ్ క్లౌడ్ ఉపయోగాలు, ఆపరేటింగ్ సిస్టమ్ విశిష్టత తదితర విషయాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంసీఏ హెచ్ఓడీ డా.సి.మదన్‌కుమార్‌రెడ్డి, డా.టి.హరికృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశేష అలంకరణలో భద్రకాళి



గాజుల అలంకరణలో దర్శనమిస్తున్న భద్రకాళి

రాయచోటి టౌన్ : పట్టణంలోని శ్రీ వీరభద్రస్వామి వారి ఆలయంలో శ్రీ భద్రకాళీ అమ్మవారికి రాహు కాల పూజలు నిర్వహించారు. శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ పాలక మండలి అధ్యక్షురాలు పాలంరెడ్డి విజయ, ఆలయ ఈఓ డివి రమణారెడ్డిల ఆధ్వర్యంలో శంకరయ్యస్వామి, కృష్ణస్వామి, రాచరాయ యోగీ స్వామిల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి రంగురంగుల గాజులతో అందంగా అలంకరించి భక్తులకు దర్శన ఏర్పాటు చేశారు. మహిళలు అమ్మవారికి నిమ్మకాయలపై వత్తులు వెలగించి హారతులు పట్టారు. అర్చకులు రాహు కాల పూజ విశేషాలను వివరించి చెప్పారు.

గ్రామాల అభివృద్ధికి కేంద్రం చేయూత

సిద్దవటం : గ్రామాల అభివృద్ధికి కేంద్రం అమలు చేస్తున్న పథకాలు దోహదపడుతున్నాయని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు తెలిపారు. మండలంలోని మాచుపల్లి గ్రామ సచివాలయం ఆవరణలో శుక్రవారం సర్పంచ్ ప్రతినిధి మల్లు భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన వీక్షిత్ సంకల్ప్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచార రథం మాచుపల్లి గ్రామానికి చేరుకుంది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రమేష్‌నాయుడు మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీజేపీ రాజంపేట నియోజకవర్గం కన్వీనర్ జగదీష్‌స్వామి, మండల అధ్యక్షుడు బాలరాజు, ఈఓపీఆర్‌డీ పులిరామ్‌సింగ్, హౌసింగ్ ఏఈ చెన్నయ్య, ఏపీఎం వెంకటేశ్వర్లు, పి.కొత్తపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారిణి రంగలక్ష్మి, అంగన్‌వాడీ వర్కర్‌లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యను అంగడి సరుకులా మార్చిన పాలకులు

రాయచోటి అర్బన్ : విద్యను ఉచితంగా అందిస్తామంటూ గొప్పలు చెబుతున్న పాలకులు విద్యను అంగడి సరుకులు మార్చేశారని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.వినోద్, సహాయ కార్యదర్శి ఎం.అంకన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఎన్‌జీఓ సభా భవనంలో పీడీఎస్‌యూ జిల్లా మహాసభల్లో భాగంగా ప్రతినిధుల సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ అన్నమయ్య ఏర్పడిన తర్వాత జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి చేయవలసిన ప్రజాప్రతినిధులే జాబ్ మేళా పేరుతో ప్రైవేటు కంపెనీలలో తక్కువ జీతాలతో యువతకు తాత్కాలికంగా ఉపాధిని కల్పిస్తున్నారంటూ మండిపడ్డారు. స్థానికంగా ఉపాధి దొరకక దూరప్రాంతాలకు వలసలు వెళుతున్నారన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన వనరులు ఉన్నప్పటికీ పరిశ్రమలను ఏర్పాటు చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తుండడం దారుణమన్నారు. అనంతరం పీడీఎస్‌యూ ఉమ్మడి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎస్.నాగేశ్వర్, కార్యదర్శిగా శ్రీనివాస యాదవ్, సహాయ కార్యదర్శిగా జి.గణేష్, ఉపాధ్యక్షుడిగా పృథ్వీ, కోశాధికారిగా వాసుదేవ నాయక్, కార్యవర్గ సభ్యులుగా బాబు, నాగన్న, విశ్వనాథ, నిరంజన్, నితిన్‌లు ఎంపికయ్యారు.

సీఎం వైఎస్ జగన్‌తోనే సంక్షేమ పాలన



రాజంపేట: మాట్లాడుతున్న ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి

నందలూరు(రాజంపేట) : సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే సంక్షేమ పాలన కొనసాగుతోందని ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నందలూరు గ్రామ పంచాయతీ, దుర్గాపురంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ మహిళలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పేద, మధ్య తరగతి కుటుంబాలకు సంక్షేమ పథకాలతో చేయూత అందిస్తోందన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఎంపీపీ ఎగురవేశారు. అనంతరం సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు.

ఓబులవారిపల్లె : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పాలన నడుస్తోందని సర్పంచ్ జరుగు నారాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం యల్లాయపల్లి పంచాయతీలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందిస్తూనే ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికలలోనూ జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పోలి పాపిరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటసుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్బరాయుడు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయండి

రాయచోటి టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న భూ హక్కుల చట్టంను రద్దు చేయాలని రాయచోటి బార్ అసోసియేషన్ న్యాయవాదులు జిల్లా కలెక్టరేట్ ఏఓ బాలకృష్ణకు వినతిపత్రాన్ని అందజేశారు. శుక్రవారం భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలంటూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చే ఈ చట్టం ద్వారా పేదల భూములన్నీ భూ స్వాముల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంటుందన్నారు. భూములకు ఉన్న 30 రకాల రికార్డులు రద్దు అవుతాయని ఆరోపించారు. దీని స్థానంలో ఒకేఒక టైటిల్ రిజిస్టర్‌ను రెవెన్యూ అధికారులు తయారు చేస్తారని దీనినే ఫైనల్ హక్కుగా నిర్ధారిస్తుందన్నారు. ఈ పద్ధతి వలన పలుకుబడి ఉన్న వారి చేతుల్లోకి వెళుతుందని దీని ఫలితంగా బలహీనుల భూములన్నీ ఉన్నత వర్గాల వారి చేతుల్లోకి వెళ్తుందని విమర్శించారు. అందుకే ఈ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది శ్రీనివాస రెడ్డి, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పగడాల శ్రీనివాసులు, సెక్రటరీ నాగమల్లు, ఆనంద్ కుమార్, రాజ్‌కుమార్ రాజు, రాజకుమారి చంద్రిక, రెడ్డెయ్య, హుమయూన్ బాషా, ఖాదర్‌బాషా, నాగముని, చిన్నయ్య, రామాంజనేయులు, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు పండ్ల మొక్కల పంపిణీ

రైల్వేకోడూరు అర్బన్ : ఉపాధిహామీ పథకం కింద గిరిజనులకు పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. శుక్రవారం మండలంలోని బొజ్జవారిపల్లె పంచాయతీ బంగ్లామిట్ట గిరిజన కాలనీలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, రాష్ట్ర ఉపాధి హామీ డైరెక్టర్ చిన్నతాతయ్యలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ గిరిజనులకు ఇచ్చిన ప్రభుత్వ భూములను సద్వినియోగం చేసుకొని వ్యవసాయ రంగంలో రాణించాలని వారు తెలిపారు. మొక్కలతోపాటు వాటి పరిరక్షణకు కూడా ప్రభుత్వమే బాధ్యత తీసుకుంటుందని వారు తెలిపారు. జెడ్పీటీసీ రత్నమ్మ, సర్పంచ్ మావిళ్ల సుబ్బయ్య, మాజీ సర్పంచ్ మావిళ్ల సుబ్రమణ్యం, వెలుగు ఏసీ నిరంజన్, ఏపీఎం రామచంద్రయ్య, రైతులు పాల్గొన్నారు.

ఈద్గా నిర్మాణానికి జెడ్పీ నిధులు

ఓబులవారిపల్లె : మంగంపేటలోని ఈద్గాకు బోరు, మోటారు, పైపులు తదితర పనులకు రూ. 3.50 లక్షల జెడ్పీ నిధులను చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి మంజూరు చేశారు. శుక్రవారం గ్రామస్తులకు నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్ పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో మంగంపేట ముస్లింలు కుళ్లాయప్ప, కమాల్ బాషా, సలీమ్ పాల్గొన్నారు.

క్రీడా కిట్లు పంపిణీ

రాయచోటి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా ప్రోగ్రామ్‌ను విజయవంతం చేయాలని శాప్ మెంబర్ సురేంద్ర అభిప్రాయపడ్డారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రంలో క్రీడా కిట్లు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. క్రీడా కిట్ల పంపిణీని పరిశీలించి క్రీడా శిక్షణాదారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా డీఎస్‌డీఓ చంద్రశేఖర్, పీడీలు లలితమ్మ, నరసరాజు, లక్ష్మీనారాయణ, రెడ్డయ్య, అంజి, లక్ష్మీదేవి, వేణుమాదవ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మాలధారుల రక్తదానం

చిట్వేలి : స్థానిక శివాలయంలోని కళ్యాణ మండపంలో శుక్రవారం అయ్యప్ప మాలధారణ భక్తులు రక్తదానం చేశారు. చిట్వేలి ఉపసర్పంచ్ చొడవరం ఉమామహేశ్వర్ రెడ్డి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. 64 మంది రక్తదానం చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కడప స్పెషల్ ఆఫీసర్ శివశంకర్ రెడ్డి, వారి బృందం శిబిరంలో రక్తం సేకరించారు. రాజంపేట పార్లమెంటరీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ రక్తదాతలకు భోజన వసతి కల్పించారు. మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ చంద్ర సుబ్బరాయుడు, వీరాంజనేయరాజు, తహసీల్దార్ శిరీషా రక్తదాతలను అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఇంతియాజ్, వేణుగోపాల్, సాధక్ బాష, కోటిరెడ్డి, శివారెడ్డి, మానవత బాధ్యులు మురళీ, మునిరావు, వెంకటరెడ్డి, బి.రమణారెడ్డి తదితరులు రక్తదాతలకు సేవలు అందించారు.

ఎన్‌బీడబ్ల్యూ కేసులను పరిష్కరించాలి

నందలూరు(రాజంపేట) : ఎన్‌బీడబ్ల్యూ కేసులను పరిష్కరించాలని నందలూరు సివిల్ జడ్జి కె.లత పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కోర్టు నందు నాన్ బెయిలబుల్ వారెంట్లకు సంబంధించి నందలూరు, రాజంపేట కోర్టు పరిధిలో ఉన్న పోలీస్ అధికారులతో ఆమె క్రైమ్ మీటింగ్ నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ ఈనెల 9న జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించి రాజీ పడదగిన క్రిమినల్ కేసులను పరిష్కరించాలని, అలాగే జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించి ప్రతిరోజు ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్స్ నిర్వహించబడునన్నారు. ఈ అవకాశాలను కక్షిదారులు వినియోగించుకునేలా కృషి చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ట్రైనింగ్ డీఎస్పీ జీఎస్ ప్రశాంత్, రాజంపేట ఏపీపీ ఎస్.రిహాన్, రైల్వేకోడూరు సీఐ టి.మధుసూదన్ రెడ్డి, ఎస్‌ఐలు అబ్దుల్ జహీర్, బి.సుబ్బారెడ్డి, రఘురాం, వెంకటరమణ, భక్తవత్సలం, సుభాష్ చంద్రబోస్, ఎస్‌ఈబీ ఎస్‌ఐ ఇస్మాయిల్, కోర్టు కానిస్టేబుల్స్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్పస్వామి గ్రామోత్సవం



గ్రామోత్సవంలో ఊరేగుతున్న ఉత్సవమూర్తులు

రాజంపేట రూరల్ : హరిహర పుత్రుడు శ్రీ అయ్యప్పస్వామి 16వ గ్రామోత్సవాన్ని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్ష, కార్యదర్శులు టి.పాలప్రకాష్, ఆర్.వెంకటేశ్వర రెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి దేవస్థానాన్ని అలంకరించి, విద్యుత్ వెలుగులతో ఆలయం శోభాయమానంగా వెలుగొందింది. శుక్రవారం ఉదయం నుంచే అయ్యప్పస్వామికి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం మాలధారులకు, భక్తులకు అన్న ప్రసాదాలను అందజేశారు. ఆలయానికి సంబంధించిన రథంలో విఘ్నేశ్వరుడు, సుబ్రమణ్యేశ్వరుడు, అయ్యప్పల ఉత్సవ విగ్రహాలను కొలువుతీర్చారు. సాయంత్రం స్వామి యే శరణమయ్యప్ప అనే నినాదాలతో గ్రామోత్సవం ప్రారంభమైంది. రథంలో గురుస్వాములు కూర్చొని స్వామివారికి ప్రత్యేకంగా భక్తులు అందజేసే తీర్థప్రసాదాలను అందజేస్తూ పూజలు నిర్వహించారు. గ్రామోత్సవం వెంట కన్యస్వాములు కలిశం చెంబులతో వెంట నడిచారు. ఇదే సమయంలో పాతబస్టాండ్‌లోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద మహిళలు గ్రామోత్సవం వెంట జ్యోతులతో పాల్గొన్నారు. తదనంతరం రాజంపేట పట్టణంలో గ్రామోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. రాత్రి అంబటి రత్నాలయ పార్కు వద్ద భిక్షను ఏర్పాటు చేశారు. వేడుకలలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

పుట్టగొడుగుల పెంపకంపై అవగాహన

రైల్వేకోడూరు : వెంకటరెడ్డిపల్లి అరుంధతివాడలో ఎస్సీ సబ్‌ప్లాన్ ప్రాజెక్టులో భాగంగా ఉద్యాన కళాశాల ప్రొఫెసర్ రూత్, స్వరాజ్యలక్ష్మిల ఆధ్వర్యంలో రైతులకు పుట్టగొడుగుల పెంపకంపై అవగాహన కల్పించి పుట్టగొడుగుల యూనిట్‌ను ప్రారంభించారు. పుట్టగొడుగులను ఏ విధంగా తయారు చేసుకోవాలి, వాటిని ఎలా పెంచాలనే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, మహేశ్వర్ రెడ్డి, శివకుమార్, వెంకటయ్య, గీత, మానస, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులలో వేగం పెంచాలి

అధికారులు, కార్యదర్శులతో సమీక్షలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



కౌన్సిలర్లతో కలసి క్రీడాకిట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి అర్బన్ : జిల్లా కేంద్రం అభివృద్ధి విషయంలో ఎట్టి పరిస్థితులలోనూ తగ్గేదే లేదని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మున్సిపల్ అధికారులు, సచివాలయం కార్యదర్శుల సమీక్షా సమావేశాన్ని ఆయన మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషాతో కలసి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పూర్తిస్థాయిలో రాయచోటిని అభివృద్ధి చేస్తున్నామన్నారు. 6 నెలల కాలంగా అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. పట్టణంలో ఏడు సర్కిల్స్, టవర్‌క్లాక్ ఏర్పాటు పనులను త్వరితగతిన ప్రారంభించాలంటూ కోరారు. సచివాలయం వారీగా నిధులు మంజూరు, పనుల పురోగతిపై ఆయన అధికారులు, కార్యదర్శులతో సమీక్షించారు. సచివాలయం అమినిటీస్ కార్యదర్శులు నిర్మాణం పనులపై అవగాహన పెంచుకోవాలన్నారు. పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు మున్సిపాలిటీలో అదనంగా 60 మంది కార్మికులను నియమించామని చెప్పారు. మున్సిపల్, సచివాలయం సిబ్బంది వార్డులలో తిరిగి పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల పనులను ఇరవై రోజులలో పూర్తిచేయాలని అధికారులకు డెడ్‌లైన్ విధించారు. గడప గడపకు కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతుల మేరకు అభివృద్ధి పనులు పూర్తి అవుతుండడంతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్మితమవుతున్న వాటర్‌ట్యాంకు నిర్మాణ పనులను నాణ్యతగా, వేగవంతంగా పూర్తిచేయాలంటూ కోరారు. అనంతరం జగనన్న కాలనీ ఆర్చి నిర్మాణాలపై ఆరాతీశారు.

శాశ్వత భవనాలకు భూముల కేటాయింపులు

రాబోయే తరాలు గుర్తుంచుకునే విధంగా వెయ్యి ఎకరాల భూమిని త్వరలో కేటాయించడం జరుగుతుందన్నారు. బాలికలకు 3వ తరగతి నుంచి డిగ్రీ వరకు ఒకే ప్రాంగణంలో విద్యాలయాలను ఏర్పాటు చేశామన్నారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్‌కు 90 ఎకరాలు, పీజీ యూనివర్సిటీకి 60 ఎకరాలు, అనుబంధంగా మరో 40 ఎకరాలను సేకరిస్తున్నామంటూ చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలు, మౌలిక వసతులు తదితర భవనాలను నిర్మించి అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, డీఈ సుధాకర్‌నాయక్, ఆర్‌ఐ మల్లికార్జున, ఏఈ కృష్ణారెడ్డి, సుబ్బరాయుడు, వైఎస్సార్‌సీపీ నేతలు ఎం.వెంకట్రామిరెడ్డి, శ్రీనివాసరాజు, రియాజ్, రియాజుర్ రహిమాన్, నాసిర్, అన్నాసలీం తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకే ఆడుదాం ఆంధ్రా

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఆడుదాం ఆంధ్ర పేరుతో రాష్ట్రవ్యాప్తంగా క్రీడా సంబరాల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమైందని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, కౌన్సిలర్లుతో కలసి ఆయన క్రీడా కిట్లను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిన సీఎం జగన్ క్రీడలలోనూ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలపాలన్న మహోన్నత లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. యువత కోసం ఏకకాలంలో 1.30 లక్షల సచివాలయాలో శాశ్వత ఉద్యోగాలను కల్పించారన్నారు. క్రీడల్లో కూడా రాష్ట్రం ముందంజలో ఉండాలన్నదే సీఎం జగన్ ధ్యేయం అన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్,3కే మారథాన్, యోగా, టెన్నికాయిట్ వంటి క్రీడాపోటీలు నిర్వహించబోతున్నామన్నారు. త్వరితగతిన పూర్తవుతున్న క్రికెట్ స్టేడియాన్ని ఈనెల 15న ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. పెవిలియన్‌తో సహా అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన పిచ్ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. 29 ఎకరాలలో స్టేడియంను అన్ని రకాలుగా అభివృద్ధి చేసి క్రీడా విలేజ్‌గా తీర్చిదిద్దుతామన్నారు.